మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ఈనెల 29న,సంగారెడ్డికి మల్లికార్జున కర్గే రాక

సమావేశంలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ,అక్టోబరు 27,ప్రభాతవార్త: ఈ నెల 29న, సంగారెడ్డిలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సమావేశం విజయవంతం చేయడానికి సంగారెడ్డి ని యోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంను సంగారెడ్డి సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లలో శుక్రవారం సంగారెడ్డి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. సంగారెడ్డిలో జరిగిన బహిరంగ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే పాల్గొనే సమావేశానికి కార్యకర్తలను అధిక సంఖ్యలో హాజరయ్యేలా తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చించి మండలాల వారిగా నాయకులకు బాధ్యతలను అప్పగించారు. సమావేశానికి 30వేల మందితో సమావేశం నిర్వహిస్తామని, ఐదువేల బైకులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.సమావేశంలో జగ్గారెడ్డితో పాటు పార్టీ జిల్లానాయకులు,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ.. బంగారం పట్టివేత

బంగారం స్వాధీనం చేసుకున్న పోలీసులు

జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త: మండలంలోని చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలోని జాతీయ రహదారిపై మాడ్గి చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీలో అక్రమంగా తరలిస్తున్న బంగారం (6.9 కిలోలు) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రికి గుజరాత్ నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న స్కార్పియో వాహనాన్ని తనిఖీ చేయడం అక్రమ రవాణా బట్టబయలయింది. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సమీర్ దిరేన్ కుమార్ శుక్ల హైద్రాబాద్‌కు అక్రమంగా బం గారం తరలించే కుట్ర చేశాడని చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలు వ 4.5 కోట్ల రూపాయల విలువ ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారాన్ని సంగారెడ్డి డిసిజి కి అప్పగించినట్లు ఎస్ః నరేష్ పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

గడపగడపలో ప్రభుత్వ పథకాలు వివరించాలి

పటాన్‌చెరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త: గడిచిన దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాలను రాబోయే 30 రోజులలో గడప గడపలో వివరించాల్సిన అవసరం ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని పటాన్‌చెరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందిన రైతు బంధు, రైతు భీమా పథకాలను ఆపివేస్తామంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని క్షేత్రస్థాయి నుంచి తిప్పి కొట్టాలని సూచించారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, వార్డు అధ్యక్షులు లక్ష్మణ్, ప్రభు, న్యాయవాది రమేశ్, మాజీ ఉప సర్పంచులు రాంమూర్తి, ప్రభు, విఠల్, మహేష్, శేరి మల్లారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

ఆర్‌వో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, అక్టోబర్27 ప్రభాతవార్త: సాధారణ ఎన్నికలు 2023లో భాగంగా శుక్రవారం మెదక్ నియోజకవర్గం ఆర్‌వో కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న సందర్భంగా ఆర్‌వో కార్యాలయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణం గా పరిశీలించడం, ప్రతి రోజు వచ్చిన నామినేషన్ పత్రాలను డిస్‌ప్లే చేయాలని, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. నవంబర్ 3న నామినేషన్ నోటిఫికేషన్ విడుదల, నవంబర్ 10వ తేదీ నామినేషన్‌లు సమర్పించేందుకు ఆఖరి తేదీ అని, నవంబర్ 13న నామినేషన్ పరిశీలన, నవంబర్ 15న నామినేషన్‌ల ఉపసంహరణ, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమల్లో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో మెదక్ అంబదాస్ రాజేశ్వర్, అడిషనల్ ఎస్పీ మహేందర్‌రెడ్డి, డీఎస్పీ ఫనీందర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

ఓటర్ల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా అధికారులు తదితరులు

నర్సాపూర్, అక్టోబర్ 27.ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు వినియోగం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈఅవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని లు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 579 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్స్, ర్యాంప్‌ల ఏర్పాటు చేయడం తో పాటు అన్ని వసతులు కల్పించామని ఆయన తెలిపారు.జిల్లా లో గతంలో కంటే వంద శాతం ఓటర్లును నమోదు చేయగా ప్రసుత్తం ఓటర్ల శాతం వంద శాతం పెరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూఎన్నికల్లో ప్రజలు భయాందోళనలు చెందకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఎవరైనా ప్రలోభాలకు, భయాందోళనకు గురి చేస్తే పోలీసులకు వెంటనే పిర్యాధు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు, మండల తహశీల్దార్ కమలాద్రి, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, సిడిపిఓ హేమాబార్గవి, తదితర అధికారలు పాల్గొన్నారు.

కర్ణాటకలో హామీలు నిలుపుకోలేని కాంగ్రెస్ తెలంగాణలో ఎలా అమలుచేస్తోంది?

ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

వట్‌పల్లిలో నిర్వహించిన అలాయ్-బలాయ్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి హరీష్‌రావు

జోగిపేట,అల్లాదర్గం,అక్టోబర్ 27, ప్రభాతవార్త: కాంగ్రెస్ అంటేనే జూఠాకోర్ పార్టీ అని, వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ ఆధ్వర్యంలో శుక్రవారంనాడు వట్‌పల్లిలో నిర్వహించిన అలాయ్-బలాయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్లైనా ఈ ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో ప్రజలను ఆగంచేసే హామీలను ఇస్తుందని విమర్శించారు. కొన్ని దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించినపుడు ఏమి చేయలేని కాంగ్రెస్ ఇప్పుడుమాత్రం అలవికాని హామీలనిస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అంటేనే నయవంచన అని, దానిని నమ్మేపరిస్థితుల్లో తెలంగాణ ప్రజా నీకం లేరన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న అక్కడ ఏమీచేయలేకపోతున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అక్కడి ప్రజలనుంచి నిరసనను ఎదుర్కొంటున్నారని, ఈ విషయాల్ని తెలంగాణ ప్రజలు గమనించాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యంచేస్తే తెలంగాణ వచ్చాక కేసిఆర్ వ్యవసాయాన్ని పండగలా మార్చారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకువచ్చిన బృహత్తర పథకాలతో తెలంగాణ రైతాంగం సంతోషంగా వ్యవసాయం చేసుకుంటన్నారని, రైతుబంధు, రైతుబీమా సౌకర్యాలతో తెలంగాణ రైతాంగం వ్యవసాయం చేయడానికి ముందుకువస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఒకప్పటి వలసల పరిస్థితులు తొలగిపోయి ఇక్కడి బీడుభూములు పసిడిపంటలు పండించే బంగారు భూములుగా తయారయ్యాయని పేర్కొన్నారు. ఒకప్పుడు కాంగ్రెసోళ్లు ఇక్కడి సింగూరు నీటిని హైద్రాబాదుకు తరలిస్తే తమ హయాంలో ఇక్కడే సాగుకు ఇస్తున్నామని అన్నారు. గతంలో అలాయ్-బలాయ్ కార్యక్రమం నిర్వహించి మంచిమెజార్టీతో క్రాంతికిరన్ గెలుపొందారని, ఈ అలాయ్-బలాయ్‌తోకూడా ఈసారి మంచి మెజార్టీతో క్రాంతికిరన్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

అందరికీ అందుబాటులో ఉంటా.. మరోసారి అవకాశం ఇవ్వండి

అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

ముఖ్యమంత్రి కేసిఆర్ మొదటిసారి అవకాశం ఇస్తే స్థానికుడినని గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్నారని, అందుకు తగ్గట్లుగానే అందోలు అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేసానని, తాను చేసిన అభివృద్ధి, సేవలను గుర్తించి తనను మరోసారి అందోలు ప్రజలు గెలిపించాలని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ కోరారు. ఈ ఐదేళ్లకాలంలో అందరికీ అందుబాటులో ఉండి, అన్నివిధాలుగా అభివృద్ధికి పాటుపడ్డానని ఆయన తెలిపారు. తన సేవలను గుర్తించి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఈ అలాయ్-బలాయ్ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కారక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రంలో పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్, ట్రేడ్‌ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం భిక్షపతి, ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ అల్లంనారాయణ, జిల్లాపరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, డిక్కీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంటి రాహుల్ కిరన్, నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

రైతుబంధు,బీమా ఆపాలని ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్,అక్టోబరు27,ప్రభాతవార్త రాష్ట్రంలోని రైతులకు రైతుబంధు,రైతు భీమా సహాయాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఈసికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఆ పార్టీ మండల అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డిలు అన్నారు.శనివారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెలరోజుల్లో పంటలు కోసుకుని మరలా సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సహాయాన్ని వారికి అందిచవద్దని కుట్రపూరితంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని చూస్తుందనే విషయాన్ని రైతులు,ప్రజలు గ్రహిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కర్ణాటకలో ఇచ్చిన హామీల అక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎవరెన్ని కుట్రలు చేసిన తెలంగాణలో మరల అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రవిందర్,బొల్లి కల్పనశ్రీనివాస్,వాల సుప్రజనవీన్‌రావు,గోవిందు రవి,పార్టీ మండల అక్కన్నపేట మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు,యువ నాయకులు భూక్య రమేష్‌నాయక్,గందె చిరంజీవి,కూతాటి విజయ్‌భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

29న కాంగ్రెస్ కాంగ్రెస్ అతిరథుల రాక

4వేల వాహనాలతో ఘన స్వాగతం

కాంగ్రెస్ నేతలతో జగ్గారెడ్డి సమావేశం

కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

కొండాపూర్, అక్టోబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 29వ తారీఖున ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, బట్టి విక్రమార్కలు హాజరుతున్న సందర్భాన్ని పురష్కరించుకుని శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) శుక్రవారం మండంలోని ఆయా గ్రామాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మండలంలోని మల్కాపూర్‌లో చింతల్ వెంకటేశ్వర ఫంక్షనన హాల్‌లో నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ 29న కాంగ్రెస్ అతిరథ మహానుబావులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి 35వేల మందితో బారీ బహిరంగ సభను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నాయకులను జగ్గారెడ్డి సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వై ప్రభు, కొండాపూర్, మల్కాపూర్ ఎంపిటిసి సభ్యులు నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాదాస్, మంల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్, మండల నాయకులు మల్లారెడ్డి, సడాకుల కుమార్ పాల్గొన్నారు.

అందోలులో ప్రచారం హడావుడి

స్పీడు పెంచిన దామోదర్ రెండు నెలల నుంచే క్రాంతికిరన్ ప్రచారం అభ్యర్థి ఖరారు కాక వెనకబడిన బిజెపి

మర్వెల్లిలో ప్రచారం చేస్తున్న దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన సందర్భంగా అందోలులో ప్రచారం ముమ్మరమైంది. రోజురోజుకీ గ్రామాల్లో హడావుడి నెలకొంటుంది. ఒక్కో పార్టీకి ధీటుగా మరో పార్టీ ప్రచారం చేసేలా వ్యూహాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను ముందుగానే ప్రకటించటంతో అందోలు బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ ఇప్పటికే చాలామట్టుకు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవలే ఆయనకు పార్టీ బి ఫారం ఇచ్చిన అనంతరం ఆయన మరింతగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవలిదాకా నియోజకవర్గంలో అడపాదడపా పర్యటనలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ వారం రోజుల నుంచి స్పీడు పెంచాడు. ఆయన కూతురు త్రిష రెండు నెలలుగా నియోజవర్గంలోని దాదాపుగా చాలా గ్రామాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరుతున్నారు. రెండు నెలలుగా కూతురు కూడా ప్రచారంలోకి దిగి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తుండటంతో కాంగ్రెస్‌కూడా ప్రచారంలో దూసుకుపోతుంది. ఇటీవలివరకు కేవలం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలిరువురుకూడా కేవలం చేరికలపైనే దృష్టిపెట్టగా, సమయం సమీపిస్తున్నకొద్దీ ప్రచారంలో ఆర్భాటం పెంచారు. ఇప్పటికే ప్రచార రథాలనుకూడా సిద్ధం చేసుకున్నారు. ఇదిలా ఉండగా బిజెపి పరిస్థితి నియోజవర్గంలో అయోమయంగా తయారైంది. బిజెపి అభ్యర్థి ఎవరనేది తేలకపోవటం, పార్టీలో వర్గపోరు ఎక్కువగా ఉండటం, బాబూమోహన్ ఆయన కుమారుడు ఉదయ్‌బాబుతో సహా మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ బాలయ్యకూడా బిజెపి టికెట్‌ను ఆశిస్తుండటంతో ఇంకా ఎటూ తేలని పరిస్థితి బిజెపిలో నెలకొంది. దీంతో ప్రచారం విషయంలో ఎవరూ చొరవచూపటంలేదు. ఎన్నికలకు ఇంకా నెల రోజుల సమయం ఉన్న సందర్భంలో అన్నిపార్టీలు వ్యూహాలు పన్నుతున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎలాంటి సరళి అవలంభిస్తే బాగుటుందనే సమాలోచనలు చేసుకుంటున్నారు.

ప్రశ్నించేవారిని చేరదీస్తున్న దామోదర్ రాజనర్సింహ

ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను విషయాలను ప్రజలకు తెలియచేస్తూ, గతంలో కాంగ్రెస్ హయాంలో చేసిన పనులను వివరిస్తున్న దామోదర్, ఈ సందర్భంగా పలు అంశాలను లేవనెత్తుతున్న మహిళలు, యువతను ప్రత్యేకంగా చేరదీస్తున్నారు. ఏవైనా అంశాలను గూర్చి దామోదర్‌ను ప్రశ్నిస్తున్న సందర్భంలో అలాంటివారికి సంయమనంతో సమాధానం చెబుతూనే వారికి సంబంధించి వివరాలను ఫోన్‌నెంబర్లతో సహా తీసుకుంటూ, ఇలాంటి వారుంటేనే సమస్యలు పరిష్కారం జరుగుతాయని, ఎవరైనా సరే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని యువతకు సూచిస్తున్నారు. పార్టీ నాయకులకు కూడా ఇలాంటివారిని చేరదీయాలని సలహాలు ఇస్తున్నారు.

సోషల్‌మీడియాలో తగ్గేదేలే!

ఎన్నికల ప్రచారం ఇప్పుడున్న ఆధునికయుగంలో నూతన పుంతలు తొక్కుతుంది. గతంలో గ్రామాగ్రామాన పర్యటించి ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగేవారు. అయితే ఇప్పుడు అదే పరిస్థితి ఉన్నాకూడా ప్రచారం విషయంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోవడానికి ఏ పార్టీ అభ్యర్థులు సిద్ధంగాలేరు. ఈమేరకు సోషల్‌మీడియాలో ప్రచారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. యువతను ఆకట్టుకోవాలంటే సోషల్‌మీడియానే ప్రధానమనే ఉద్దేశంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌లలో కూడా ప్రతి విషయాన్ని పోస్టు చేస్తున్నారు. ఇందులో కూడా ప్రచారం ఆర్భాటం తారాస్థాయిలో సాగుతుంది. ప్రతీ చిన్న విషయాన్ని ఫోటోలు, వీడియోలుతీసి వెనువెంటనే సోషల్‌వీడియోలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇందుకోసం అన్నిపార్టీలలో సోషల్‌మీడియా కోఆర్డినేటర్లను నియమించుకున్నారు.

జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

సిద్దిపేట హరికృష్ణ, హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి... మిగిలింది సిద్దిపేట, హుస్నాబాద్ బిజెపి అభ్యర్థులే

పూజల హరికృష్ణ — పొన్నం ప్రభాకర్‌గౌడ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులేవరన్నది ఎట్టకేలకు తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శుక్రవారం విడుదల చేసిన రెండో జాబితాలో జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. దుబ్బాక నుంచి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, హుస్నాబాద్ నుంచి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సిద్దిపేట నుంచి పూజల హరికృష్ణ పేర్లను ఖరారు చేసింది. కాగా మొదటి జాబితాలో గజ్వేల్ నుంచి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి పేరు ఖరారు చేసిన విషయం తెలిసిందే!. ఇక జిల్లా లో దుబ్బాక నుంచి బిజెపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, గజ్వేల్ నుంచి ఈటెల రాజేందర్ పేర్లను ఖరారు చేయగా సిద్దిపేట, హుస్నాబాద్ అభ్యర్థుల పేర్లు ఖరారు చేయాల్సి ఉంది.

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయం

కష్టపడ్డవారికి కాంగ్రెస్‌లో గుర్తింపు లేదు సంక్షేమాలకు బ్రాండ్ అంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట,అక్టోబర్ 27,ప్రభాతవార్త: కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధి కొర్విపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే అబద్దాలకు పుట్టినిల్లని,బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన నాయకులకు విలువ లేకపోవడం, భారస పార్టీ సిద్దాంతాలను నచ్చే జిల్లా నాయకులు పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో భారాసకు ప్రజల మద్దతు ఉంటే, మన మెదక్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీలో చేరి మద్దతును తెలపడం సంతోషంగా ఉందన్నారు. పదకోండు సార్లు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఎన్నడైనా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చిందా, విద్యుత్తు ఉప కేంద్రాలను ఏర్పాటు ఎందుకు చేయలేదని, ఉదయ్ పూర్ డిక్లరేషన్ ఎమైందని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ను నమ్మితే రాష్ట్రాన్ని అమ్ముకున్నట్లే అని అన్నారు. మైనంపల్లి హనుమంతరావు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి మల్కాజ్‌గిరికి వెళ్లిపోగా తన తనయుడు రోహిత్‌రావును గెలిపించాలని నియోజకవర్గ ప్రజలపై కపట ప్రేమను కురిపించడం చోద్యంగా ఉందన్నారు. భారస అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి పథకాలను అందించారో ప్రజలకు తెలుసని, జరిగే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ డబ్బులకు టికెట్లను అమ్ముకుంటూ, కష్టపడిన నాయకులను గుర్తించకపోవడంతోనే భారసలో చేరామని, కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఎలా పనిచేశామో అంతకు మించి పట్టుదలతో పనిచేసి భారస ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించుకుంటామని జిల్లా నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పోతరాజు రమణలు అన్నారు. అనంతరం బిఆర్ఎస్‌లో వివిధ గ్రామాల నుండి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే ఎంపీటీసీ జయమ్మ ఎమ్మెల్యే పద్మావేవేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, రమేష్, రాధాకిషన్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి,కుమార్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ పాల్గొన్నారు.

ప్రజలలో చిచ్చుపెట్టి... విద్వేశాలను రెచ్చగఒడుతున్నారు

హవేలీఘన్‌పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త హవేలీఘనపురం ఎన్నికల ప్రచారంలో మె

డీలర్లతో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్

రేషన్ డీలర్ల సమావేశాన్ని అడ్డుకున్న బిజెపి నాయకులు

రేషన్ డీలర్లపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు

నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్

నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త: పట్టణ సమీపంలోని చాముండేశ్వరి కల్యాణ మండపంలో శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించగా దానిని బిజెపి నాయకులు అడ్డుకున్నారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని రేషన్ డీలర్లపై బిజెపి ఎమ్మెల్యే అభర్థి మురళీయాదవ్‌తో పాటు నాయకులు మండిపడ్డారు. బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపేందుకే ఈ రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపేందుకే ఈసమావేశం నిర్వహించి రేషన్ డీలర్లకు డబ్బులు పంచారని ఆయన ఆరోపించారు. ఆందుకు తన వద్ద సాక్షాలు, ఆదారాలు ఉన్నాయన్నారు. అధికార పార్టీ నాయకులు ఇటువంటి నీచరాజకీయాలకు పాల్పడటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై రేషన్ డీలర్ల పై ఎన్నికల అధికారికి పిర్యాధు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకుల రాజెందర్, ఎరుకలి యాదగిరి తదితరులున్నారు.

మున్నూరు కాపులు ఐకమత్యంగా ఉండాలి

-సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్

మాట్లాడుతున్న జిల్లా బట్టి ఉదయ్‌కుమార్

పెద్దశంకరంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త: మున్నూరు కాపులు ఐకమత్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బట్టి ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సంఘం బలోపేతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల బాధ్యులు కోణం విఠల్, అలుగుల సత్యనారాయణ, బొండ్ల దత్తు, కుంట్ల రాములు, మల్లేశం, సూర్యప్రకాష్, సాయిలు, సుభాష్, కృష్ణ, అశోక్, శ్రీకాంత్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

చౌడారంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

చౌడారంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని చౌడారంలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్, మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సంయుక్తంగా అర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ బ్యాంక్‌లో పొదుపు చేసే ప్రతి రూపాయి భవిష్యత్ అవసరాలకు భరోసానిస్తుందన్నారు. రోజువారి, నెలవారి, పలురకాల పొదుపు డిపాజిట్ స్కీంలుపై వివరించారు. డిపాజిట్ స్కీంలపై వివరించారు. ప్రత్యేకావసరాల కోసం ఇచ్చే బంగారు , విద్యా, గృహ, వ్యవసాయ రుణాలపై వివరించారు. లీడ్ బ్యాంక్ ఏఫ్ఎల్‌సి కౌన్సిలర్ దయాకర్ మాట్లాడుతూ తీసుకున్న లోన్ సరైన సమయంలో కట్టడం వలన భవిష్యత్‌లో ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, జీవన్‌సురక్ష పాలసీ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెదక్ డీసీసీబీ బ్యాంక్ సిబ్బందితో పాటు లీడ్ బ్యాంక్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాబోయేది బిఆర్ఎస్ సర్కారే

మాట్లాడుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు

నంగునూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటిసి తడిసిన ఉమా వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బద్దిపడగలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులతో పాటు పేదల సంక్షేమానికి సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావు 1.50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షలు విమర్శలు చేస్తున్నాయన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అనగాని లింగంగౌడ్, దువ్వల మల్లయ్య, వేముల వెంటకరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సిరికొండ మనీలతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

-ఎంపిటిసి తిరుపతయ్య, నాయకులు మల్లేష్‌గౌడ్

బొంరాస్‌పేట్,అక్టోబర్27,ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం కార్యక్ర మంలో ప్రజలు గ్రామాలను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌పార్టీని ఆశీర్వ దించాలని ఎంపిటీసి తిరుపతయ్య,నాయకులు మల్లేష్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు.60 సంవత్సరాల్లో చేయనిఅభివృద్ధి కేవలం 10 సంవత్స రాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, వృద్ధులు, మహిళాలకు పెన్షన్లు పెంపు, దళితబంధు, బిసి బంధు, గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి కొడంగల్ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అధ్యక్షులు వెంకటయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య, ఎస్‌కే జలీల్, అంజిలర్‌రెడ్డి,గోపాల్, నర్సిములు గౌడ్, అంజయ్యగౌడ్, వార్డు సభ్యులు రాజేందర్‌సింగ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుంపలపల్లిలో మావోయిస్టుల వాల్‌పోస్టర్ల కలకలం

దుబ్బాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త: దశాబ్ద కాలంగా స్థబ్దతగాఉన్న దుబ్బాక ప్రాంతంలో శుక్రవారం తెల్లవారు జామున వెలసిన మావోయిస్టుల పోస్టర్లతో అలజడి నెలకొంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో దుంపలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ, సీపీఐ(మావోయిస్టు) పేరిట వెలసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులకు సీపీఐ(మావోయిస్టు) హెచ్చరిక చేస్తూ దుబ్బాక పట్టణ పరిధిలో దుంపలపల్లి వార్డులో దుబ్బాక సిద్దిపేట ప్రధాన రహదారిలో బీరప్ప దేవాలయం ఎదురుగా ఉన్న కల్వర్టుకు, ఎదుల్లా చెరువు అలుగు పారే మత్తడిపై కల్వర్టుకు వెలసిన పోస్టర్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ఇది మావోయిస్టుల పనేనా లేదా ఎవరైన ఆకతాయిల పనేనా అని అనే విషయాన్ని పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాంత రైతులు, చేనేత కార్మికులు, కార్మిక వర్గం, కర్షక వర్గం, విలవిలలాడుతుంది. పంటలకు పరైన గిట్టుబాటు ధర లేక, యువతకు ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆయా రాజకీయ పార్టీల నాయకులు స్వార్థం కోసం పల్లెలను కలుషితం చేస్తున్నారు. యువత మధ్యం, మాదకద్రావ్యలకు బానిసలుగా మారుతున్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇసక మాఫియా, భూ కబ్జాలు, భూదందాలు చేస్తూ పీడిత ప్రజలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఎదిరించిన వారిపై ఉఫా చట్టం ప్రయోగిస్తూ మర్దర్లు చేస్తున్నారు. మేధావులను, యువకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికార పార్టీ అండదండలతో గ్రామ, మండల, జిల్లాస్థాయి బిఆర్ఎస్ నాయకులు ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని వాల్ పోస్టర్లలో పెర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెలాయిస్తూన్న పెత్తదాన్ని పీడిత ప్రజలంత ఐఖ్యంగా ఎదుర్కోంటూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ నాయకులు కొనసాగిస్తున్న దోపిడి విధానాలను, దౌర్జన్యాలను ఆపకపోతే ప్రజల సమక్షంలో శిక్షలు తప్పవని పోస్టర్లలో సీపీఐ (మావోయిస్టు)లు హెచ్చరించారు. తెలంగాణ ప్రజల వారసత్వ సహజ సంపదను బిఆర్ఎస్ నాయకులు మైనింగ్ మాఫియాగా మారి వారి సొంత ప్రయోజనాలకు కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్నారు. యువత, మేధావి వర్గం కలసి సహజ సంపదను రక్షించుకోవాలని వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు. కొంత కాలంగా స్తబ్దంగా మావోయిస్టులు పార్టీలు ఎన్నికల వేళ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తూ వాల్ పోస్టర్లు అతికించడం సిద్దిపేట జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



కల్వర్టుకు వాల్‌పోస్టర్ అతికించి ఉన్న దృశ్యం

బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

మెదక్ రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే పల్లెల్లో అభివృద్ధి కనిపిస్తుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని పాతూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మ ఎన్నికల ప్రచారంలో పలువురు పార్టీ నాయకులతో కలిసి పర్యటిస్తూ ఆడబిడ్డగా ఆడుగుతున్నా అభివృద్ధి కావాలా, అరాచకాలు కావాలా అంటూ అందరినీ పలుకరిస్తూ ప్రచారం ముమ్మరంగా చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వెళితే ఏపార్టీ కార్యకర్తలు ఆ పార్టీల నాయకుల ప్రచారం పాల్గొనాలే తప్ప ఇతర పార్టీల నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు అడ్డుకోవడం సమంజసం కాదని, ప్రజల మనస్సు గెలిచి అభివృద్ధిలో పోటీపడి ఓట్లతో విజయం సాధించాలితప్ప కొట్లాటలతో ప్రచార అభ్యర్థులను అడ్డుకున్నంత మాత్రాన ఆ పార్టీ నాయకులు గెలిచినట్లుకాదని ఆమె అన్నారు. పది సంవత్సరాల నుండి ప్రశాతంగా ఉన్న నియోజకవర్గంలో నిన్న గాక మొన్న వచ్చిన అలజడులు సృష్టిస్తున్న వారెవరో ప్రజలకు తెలుసన్నారు. ప్లేట్లు, గ్లాస్‌లు పంచి దాన్ని ఒక పెద్ద సేవచేసినట్లు గొప్పలు చెప్పుకోవడం తగదన్నారు. పది సంవత్సరాల్లో భారత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మరవడం వల్లే పది సంవత్సరాల నుండి ప్రజలకు దూరమయ్యారన్నారు. భారాస తప్ప ఏ ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చినా ప్రజలకు, రైతులకు కడగండ్లు తప్పవన్నారు. అన్ని గ్రామాల్లో తమ పార్టీకి పెద్దఎత్తున ఆదరణ ఉందని, గ్రామాల్లో బానాసంచాలు కాలుస్తూ పూలు చల్లుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.

గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి

మరోసారి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

మర్పల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త : ప్రజాసంక్షేమం గ్రామాల అభివృద్ధి జరుగాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డా ఆనంద్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని కల్‌ఖోడా షాపూర్ దమస్తాపూర్ భుచన్‌పల్లి గ్రామాల్లో అయన ఎన్ని కల ప్రచారం నిర్వహించారు గ్రామాల్లో రాలీలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ...సంవత్సరాల తరబడి పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ సాదించిందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభు త్వం వచ్చాక ప్రతి ఇంటికి డబ్బు సంక్షేమ పతకాలు అందాయని అన్నారు. వికారాబాద్‌లో తన ఆయంలోనే ప్రభుత్వ డిగ్రి కాలేజ్ మెడికల్ కాలేజ్ మంజూరి జరిగా యన్నారు కాంగ్రేస్ పాలకులు కుర్చీల కోసం గొడవలు తప్ప ఒరగబెట్టింది ఏమి లేదన్నారు రైతులకు సంవత్సరానికి పట పెట్టుబడి కోసం రైతుబంధు ఇస్తుంటే కాంగ్రేస్ వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తునారని కాంగ్రేస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్ని వుష్‌కాకి అవ్వడం ఖాయమన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందుతు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు జడ్పిటీసి మదుకర్ ఎంపీపీ లలితారమేశ్ ఉపాధ్యక్షులు మొహ న్‌రెడ్డి పార్టీఅధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ప్రభాకర్‌గుప్తలు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభు త్వ ఆయంలోనే ఆనుబంద గ్రామాలు గిరిజన తాండాలు గ్రామ పంచాయితీలుగా మారంతోనే గిరిజన గ్రామాలు ఆభివృద్ధి నోసుకుంటున్నాయని అన్నారు వృద్దాప్య వితంతువు ఒంటరి మహిళ దివ్యాంగులకు పెన్షన్ రైతుబందు రైతు భీమ కళ్యాణ లక్ష్మి దళితబందు బీసి మైనార్టి బందు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని వారు అన్నారు మండల యువజన నాయకులు మదు మాట్లా డుతూ అందరికి అందుబాటులో ఉంటు మచ్చలేని నాయకునిగా ఉన్నా మన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కల్‌కో డా శాపూర్ తాండాల్లో అభీవృద్ధి పనులు జరుగలేదని కొందరు ఎమ్మెల్యేను అడ్డు కున్నారు.యువజన నాయకులు పంచలింగాల్ కాంగ్రేస్ నాయకుడు శంకర్ తన అనుచరులతో ఎమ్మెల్యేఅద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈసమావేశంలో నాయబ్‌గౌడ్ అశోక్ వెంకటేశం పలువురు సర్పంచ్‌లు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల భూముల జోలికి వస్తే సహించం

-సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

చేవెళ్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

దుద్దాగు గ్రామంలోని దళితుల భూముల జోలికి వస్తే మాత్రం సహించేదిలేదని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల మండలం తలారం గ్రామ పంచాయతీ అనుబంద గ్రామమైన దుద్దాగులోని దళితుల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ 1950 సంవత్సరం నుండి దళితులు కబ్జాలో ఉండి భూములను సాగుచేసుకుంటు జీవ నం సాగిస్తున్నారని, రియలన వ్యాపారులు కోందరు రికార్డులను కోనుగోలు చేసి కబ్జాలో ఉన్న రైతులను ద్రౌజన్యంగా వెళ్లగోట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు.తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్నభూములను తీసుకుని దళితుల ను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. దరణిలో కబ్జా కాలంను తిసివేయడంతో పట్టాదారులకు హక్కులను కల్పించిన ప్రభుత్వం దినిని అసరగా చేసుకుని రియల్ వ్యాపారులు రైతులను బేదిరిస్తే మాత్రం సహించేదిలేదన్నారు.తరతారలు సాగు చేసుకుంటున్న భూమరులను రైతులకు హక్కులను కల్పించాలన్నారు. అధికార పార్టీ అండదండలతో కోందరు నాయకులు రియల్ వ్యాపారులతో చెతులు కలిపి రైతులను మోసం చేయాలిని చూస్తే పెద్దఎత్తున అందోళన చేస్తామన్నారు. రైతులకు పట్టాలను ఇచ్చేవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాజీ పిఎసిఎస్ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి, సిపిఎం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అల్లి దేవేందర్, తల్లారం గ్రామ సర్పంచ్ సురేందర్, గ్రామ కార్యదర్శి నర్సింహ, శ్రీనివాస్,పెంటయ్య రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ పాలనే

పూడూరు. అక్టోబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల్లో వచ్చేది ఇందిరమ్మ పాలననేనని వికారాబాద్ జిల్లా డిసిసి అద్యక్షుడు,పరిగి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి రామ్మో హన్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌లు ధీమావ్యక్తం చేశారు. శుక్రవారం మండ లం పరిధిలోని ఎన్కెపల్లి,దేవనోనిగూడ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో డిసిసి అద్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షుడు సురేందర్ ముదిరాజ్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ జుబ్బురు రాములు తన అనుచరులు సుమారు 150మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి అద్యక్షుడు, మాజీ మంత్రి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారం చేపట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం, పేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు,మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ.2 లక్షల కుణమాఫీ,పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ.5లక్షలతో ఇళ్లను నిర్మిచి ఇస్తామని, ఉద్యమకారులకు ఇంటిస్థలం,యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల భరోసాకార్డు, తెలంగాణ ఇంటర్ నేషనల్‌స్కూల్,చేయూత ద్వారా రూ.4వేల నెలవారి పించన్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా పథకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.మహాలక్ష్మీ ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2 వేల 5వందలు, రూ.500కేగ్యాస్ సిలిండరు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా కింద ఏటా రూ.15వేలు రైతులు,కౌలు రైతులకు,రూ.12వేలు వ్యవసాయ కూలీల కు,వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని వివరించారు.పేదలకు పంచిన అసై న్‌మెంట్ భూములను రైతుల అవసరాలకోసం అమ్ముకునే విధంగా నిబంధనలు సవరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు సురేందర్ ముదిరాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు, పూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి.పార్టీ సీనియర్ నాయకులు కడుమూరి ఆనందం,పట్లోళ్ల రఘు నాథ్‌రెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శలు కండ్లపల్లి శ్రీనివాస్,పెంటయ్య, శ్రీనివా స్‌రెడ్డి,మండల పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 27ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డిని ఈసారి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం చిట్లపల్లి,రుద్రారం తదితర గ్రామాల్లో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మన్ జగదీశ్వర్‌రెడ్డి,న్యాయవాది మధుసుదన్‌రెడ్డితో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రేస్ ప్రకటించిన 6 గ్యారెం టీలపై ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో ఈ సారి కాంగ్రేస్ గాలి వీస్తున్నదని,కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు ప్రజల్లో భరోసా కలిగిస్తున్నదని పేర్కొన్నారు.ఇందుకుగాను రేవం త్‌రెడ్డిని ఈ సారి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పేర్కొన్నారు.

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడి సమక్షంలో కొడంగల్ మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్, ప్యాలమద్ది గ్రామ మాజీ సర్పంచ్ పార్వత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ హమీద్‌తో పాటు లక్ష్మిపల్లి, రుద్రారం,దుద్యాల మండలం హకీంపేట్,కోస్గీ మండలం బోగారం గ్రామానికిచెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్,మురారి వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ఉండి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటాం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ప్రతి కార్యకర్త కలిసికట్టుగా ఉండి బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణా కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈనెల 29న నర్సాపూర్‌లో ఎన్నికల ప్రచార కార్యనిర్వాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి మంత్రి హారీష్‌రావు ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరిలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సునీతారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్టు ఇచ్చారని ఆమె గుర్తు చేశారు.ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తనకు నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్టు ఇచ్చినందులకు సిఎం కెసిఆర్‌కు, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌లతో పాటు అందుకు సహకరించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, సారా రామాగౌడ్, రమణగౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు శివకుమార్, పంబళ్ళ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి : తహసీల్దార్ కిషన్

పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తహసిల్దార్ కిషన్, ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్, గొట్లపల్లి, ఇందూరు, ఆత్కూర్, అడ్కిచెర్ల, ఊరెంటితాండా, జైరాంతాండా, బాయిమీదితాండా, పాషపూర్, తట్టెపల్లి, హన్మాపూర్ గ్రామాల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ

ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

24 గంటల కరెంటు కావాల..మూడు గంటల కరెంటు కావాలో

ప్రజలు, రైతులు తేల్చుకోవాలి : ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ఇచ్చే 24 గంటల కరెంటు కావాల..కాంగ్రెస్ ఇస్తానంటున్న మూడు గంటల కరెంటు కావాలో ప్రజలు,రైతులే తేల్చుకోవాలని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాసులాబాద్, ఐనాపూర్, తపాసుపల్లి, పోసాను పల్లి, గురువన్నపేట తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుం దని బిఆర్ఎస్‌కు తిరిగి అధికారం ఇస్తే 24 గంటలు కరెంటు వస్తుంద న్నారు. మల్లన్నసాగర్ నుంచి కాల్వల ద్వారా సాగునీరు తెచ్చి తపాసుపల్లి చెరువును నింపుతామన్నారు. తపాస్‌పల్లిని అందరికి ఉపయోగపడేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు. రోడ్లు బాగు చేయ డంతోపాటు బస్సు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో లో రైతుబంధును రూ.16 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అసరా పింఛన్లు, వికలాంగులకు పెంచడం జరిగిందన్నారు. గ్యాస్ సిలిండర్ రూ. 4 వందలకే అందించడం జరుగుతుందన్నారు. మరో సారి సిఎం కెసిఆర్‌తో పాటు జనగామలో నన్ను ఆశీర్వాదించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు సిద్దప్ప, కీర్తనకిషన్, స్వామిగౌడ్, కాయిత రాజేందర్‌రెడ్డి, విజేందర్, మెరుగు కృష్ణ, మల్లేశం, గురువయ్యగౌడ్, వకుల భరణం నర్సయ్య, ముత్తం నర్సింలు, ఏర్పుల మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు

మాట్లాడుతున్న అత్తు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ సందర్భం గా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చేరకుండా అడ్డుకుంటు న్నారని కాంగ్రెస్ పార్టీని బద్‌నామ్ చేయడం సరికాదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నికల కోడ్ సందర్భంగా నిలిచిపోయిన పథకాలు కాం గ్రెస్ పార్టీ నాయ కులు అందించవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతం లో అర్హులైన వారికి మంజూరైన పథకాలకు నిధులను వెంటనే అధికారులు అందజేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు నిధులను నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి పంపించాలన్నారు. దళిబంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ తదితర పథకాలకు నిధులను వెంటనే విడుదల చేసి నోటిఫికేషన్‌లోపు అర్హులకు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు మజార్ మాలిక్, గ్యాదరి మధు, గయాజుద్దీన్,రాషద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-మండల ప్రత్యేకాధికారి నాగరాజు, రంగంపేట సొసైటీ సీఈవో నవీన్ యాదవ్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొల్చారం, అక్టోబర్ 27 ప్రభాతవార్త: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని కొల్చారం మండల ప్రత్యేక అధికారి నాగరాజు, రంగంపేట సొసైటీ సీఈవో నవీన్ యాదవ్ అన్నారు. శుక్రవారం రంగంపేట సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దే ఆరబెట్టుకొని తేమ శాతం, తాలు లేకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,183 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో కార్యాలయం సూపరింటెండెంట్ అంబర్‌సింగ్ రాథోడ్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, చైర్మన్ అరిగె రమేష్ కుమార్, మానిటరింగ్ అధికారి భారత్ కట్ల, సీఈవో నవీన్‌యాదవ్, గ్రామ కార్యదర్శి ప్రియాంక, సొసైటీ సిబ్బంది బీరప్ప, శ్రీనివాస్, సిద్ధిరాములు,దుర్గరాములు, భిక్షపతి, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బెజ్జంకి, అక్టోబర్ 27, ప్రభాతవార్త : మండలపరిధిలోని గుగ్గిళ్ల, బెజ్జంకి క్రాసింగ్, దాచారం, లక్ష్మీపూర్, గుండారం, చీలాపూర్, రేగులపలిల గ్రామా లలో శుక్రవారం ఐకెపి అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపి డిఓ దమ్మని రాము, ఎపిఎం నర్సయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను పూర్తిగా అరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. కనీస మద్దతు ధర ఏ రకానికి రూ.2203, సాధారణ రకం దర రూ.2183ను అందించడం జరుగుతుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి కార్యదర్శి వెంకటయ్య సూపర్‌వైజర్ గంగారం, ఏఈవోలు, సీసీలు సారయ్య, తిరుపతి, పద్మలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జగదేవ్‌పూర్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టు సివిల్ ఇంజనీర్ మురళీకృష్ణ తన సొంత ఖర్చులతో ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఈరోజు పేద విద్యార్థులకు తమవంతు సహాయంగా ప్లేట్లతో పాటు విద్యా సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రవికుమార్, ఉపాధ్యాయులు మౌనిక, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో రెండు వందల నామినేషన్లు వేస్తాం

అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రఘురాంరెడ్డి

మాట్లాడుతున్న రఘురాంరెడ్డి

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్య వేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలం గాణ దళిత సంఘాల జెఎసితో కలిసి వచ్చే ప్రజా సంఘాలతో కలిసి సిద్దిపేట నియోజకవర్గంలో రెండు వందల నామినేషన్లు వేసి హరీష్‌రావుకు బుద్ధి చెబు తామని అమరవీరులకుంటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రఘురాంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమా వేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం లో పోరాటాలకు బదులుగా ఒక కపట నాటకం ఆడి పెట్రోల్ పోసుకున్న వ్యక్తికి అగ్గిపెట్ట దొరక లేదా అని ప్రశ్నించారు. 1386 మంది తెలంగాణ అమరవీరుల చావులకు కారణం హరీష్‌రావేనని అరోపించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తిం చిన పాపానపోవడం లేదన్నారు.కల్వకుంట్ల కుటుం బానికి గుణపాఠం చెప్పి తెలంగాణను రక్షించుకోవ డానికి తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమ కారులు, దళిత బిడ్డలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో నిజమైన తెలం గాణ ఉద్యమకారులకు..1386 మంది చావులకు కారణమైన హరీష్‌రావుకు మధ్య జరుగుతున్న పోటీయే ఈ ఎన్నిక అన్నారు. సమావేశంలో మమత, సునీత, లక్ష్మమ్మ, ప్రేమలత, లింగమ్మ, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు స్పెషల్ బెటాలియన్

అక్కన్నపేటలో పోలీస్ బెటాలియన్ ఫ్లాగ్‌మార్చ్

అక్కన్నపేట, అక్టోబరు 27,ప్రభాతవార్త : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలో ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్‌ల ఆధ్వర్యంలో పోలీస్ స్పెషల్ బెటాలియన్ సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించాయి.ఈ మార్చ్ అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ వరకు రోడ్డుపై పోలీస్‌బలగాలు సంచరించాయి.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్,హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్,కోహెడ ఎస్ఐ తిరుపతి పోలీస్ బలగాలతో పాటు పాల్గొన్నారు.

ఘనంగా శతకోటి హరే రామ నామ యజ్ఞం

శతకోటి హరే రామ నామ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

మర్కుక్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో పూర్వభద్ర నక్షత్రం పురస్కరించుకొని శ్రీపాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ యజ్ఞం, అఖండ హరే రామ భజన కార్యక్రమం నిర్వహించగా ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్‌తో పాటు గ్రామస్తులు హాజరై హరే రామ హరే కృష్ణ భజన అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్‌నరేష్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని తెలిపారు.వర్ధరాజ్‌పూర్‌లో అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, శ్రీపాండురంగ ఆశ్రమం వారు గ్రామ గ్రామాన హరే రామనామాన్ని స్మరింపజేయడానికి కృషి చేయడం అభినందనీయమ న్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రవీణ్, నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్, అభిలాష్, బల్లి శ్రీనివాస్, గుడాల అశోక్, మంత్రం నర్సింలు, బాబిరాజ్, కిష్టయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన కుమ్మరి కనకయ్య, కుమా రుడు భాస్కర్ ఇద్దరు ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాదాసు శ్రీనివాస్ శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధుతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే శేరిపల్లి గ్రామానికి చెందిన మంద భూపాల్, రిమ్మనగూడ గ్రామానికి చెందిన ఎంకపల్లి రాజయ్యలు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లారం ఎల్లయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, సర్పంచ్ శివయ్య, ఎంపిటిసి రాజిరెడ్డి, నాయకులు అశోక్‌రావు, భీమప్ప, శ్రీనివాస్‌రెడ్డి, రాజాగౌడ్, ఆంజనేయులు, మల్లయ్య, నరేందర్‌రెడ్డి, బాల్‌రాజుగౌడ్, కనకయ్య, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనులు చూస్తున్న ఆలయ నిర్మాణ నిర్వాహకులు

చురుకుగా సాగుతున్న శ్రీమార్కండేయ ఆలయ నిర్మాణ పనులు

నర్సాపూర్, అక్టోబర్ 27.ప్రభాతవార్త: మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమార్కెండేయ ఆలయ నిర్మాణ పనులు చురకుగా సాగుతున్నాయి. ఈమేరకు ఆలయ నిర్మాణంలో బాగంగా రెండు స్లాబ్ లను వేశారు.కాగా ప్రస్తుతం తమిళనాడుకు చెందిన మేస్త్రీలతో ఆలయ గోపుర నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అంతేగాక ఆలయ ంలో గడప చౌకోట్లు మంచి రాయితో చేసినవి సిద్దంగా ఉంచారు.ఈ ఆలయం గోపురం నిర్మాణాలు జరిగితే పక్కన గోడల నిర్మాణ పనులు ఆలయం చుట్టు ప్రహారీ గోడల నిర్మాణ పనులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.కాగా ఈ ఆలయాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దేందుకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో మరియు స్థల దాత సహకారంతో రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్వర్యంలో శ్రీ భక్త మార్కెండేయ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు తమ ఆలయానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా వారు కీతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు నక్క ప్రభాకర్, నక్క పెంటేశ్, నక్క లక్ష్మినారాయణ,బోగ శేఖర్, భోగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీపంతులు

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త: ఈ నెల 30న నారాయణ ఖేడ్‌లో నిర్వహించే సిఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పెద్ద శంకరంపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీపంతులు అన్నారు. శుక్ర వారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్య లో యువకులు, మహిళలు, పెద్దలను సిఎం సభకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలు చూసి మూడోసారి బీఆర్ఎస్ అత్యధిక సీట్లు సాధించి నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డి, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. సిఎం కేసీఆర్ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై నియోజక వర్గంలో అన్ని పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్

కొల్చారం, అక్టోబర్ 27 ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నేరాలకు దూరంగా ఉండాలని, క్రైమ్ చేయ డం ద్వారా భవిష్యత్తు అంధకారం అవుతుందని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని ఆదేశాల మేరకు కొల్చారంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును ఎస్ఐ మహమ్మద్ గౌస్ క్షుణ్ణంగా వివరించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌లో వివిద్యార్థులను కలియ తిరిపి లాకప్‌తో పాటు ఇతర సౌకర్యాలను చూపించారు. అలాగే ఫిర్యాదు స్వీకరించు ప్రక్రియ, ఎఫ్ఐఆర్ నమోదు, పోలీసుల పనితీరు. నేరాలపై దర్యాప్తు చేసే పద్ధతి, కాల్ 100 పనితారు, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ఎస్ఐ మహమ్మద్ గౌస్‌తో పాటు ఏఎస్ఐ తారా సింగ్, పోలీస్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సౌందర్య, దయానంద్, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

చేర్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త : వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారం భించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ జోగినిపల్లి రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. అనం తరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పాల్గొని మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పదిరోజులు గడుస్తున్నా ఇప్పటికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలతో కనీస వసతులు కూడా లేవని, రైతులను పట్టించుకునే నాధుడు కరువయ్యాడని తెలిపారు. తాగునీరు, విద్యుత్, బార్ధాన్, జల్లెడ పట్టె మిషన్లు తదితర వసతులు కల్పించే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కత్తుల భాస్కర్, ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, యేషబోయిన కవిత, మహదేవులు, ఎల్లయ్య, లచ్చవ్వ, రజిత, మల్లేశం, సురేందర్, కనకయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

కెసిఆర్ హయాంలోనే గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 27(ప్రభాతవార్త): కెసిఆర్ సిఎం పదవి చేపట్టగానే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ వచ్చిన తర్వాతే గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలు అన్నీ పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందాయని, పల్లెప్రగతి ద్వారా పట్టణాలతో పల్లెలు అభివృద్ధిలో పోటీపడ్డా యన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని, రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు అందించి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. గజ్వేల్ అభివృద్ధికి కోట్ల నిధులు కేటాయించిన సిఎం కెసిఆర్‌ను మరిచిపోవద్దని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌ను లక్షఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. గజ్వేల్‌లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ దక్కదని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు వెంకట్రాంరెడ్డి, దండు లావణ్య మల్లేశం, నాయకులు చందు పాల్గొన్నారు.

స్థానికుడిని.. మీ వెంటే ఉంటా...ఆశీర్వదించండి

మండలంలో ఇంటింటా కొమ్మూరి ప్రచారం

మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

మద్దూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త : స్థానికేతరులు వచ్చి ఈ ప్రాంతం లో కబ్జాలు, అవినీతికి పాల్పడుతున్నారని వారిని ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ తీసు కొచ్చిన ఆరు గ్యారంటీలను ఇంటింట ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే పల్లెలు, పట్టణాలు బాగుపడుతాయన్నారు. స్థానికున్ని మీవెంటే ఉండి మీ కోసం పని చేస్తా, ప్రతి ఒక్కరు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ప్రచారంలో మద్దూరు జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, మద్దూరు మండల సొసైటీ మాజీ చైర్మన్ కామెడి రమేష్‌రెడ్డి, నాయకులు రాగుల శ్రీనివాస్‌రెడ్డి,కామిడి రమణా రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్కూర్ కమలాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారం బాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు, కర్రె రామచంద్రం, జీడికంటి సురేష్, మాజీ సర్పంచ్ మేక మల్లేశం, శివయ్యగౌడ్, బెక్కల్ సర్పంచ్ బాలరాజు, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, కామెడి జీవన్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం అల్పాహార పథకాన్ని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న పుల్లణి వేణు

చేర్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠ శాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఏర్పాటుచేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఉదయం పూట ఏర్పాటు చేసిన అల్పాహారం పథకం కొన్ని పాఠశాల లకు అందించి రాష్ట్రం అంతటా అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. విద్యార్థుల ఆహారంపై విడతలవారీగా ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరి హరికృష్ణ, మనోహర్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ఈనెల 31 చివరి తేదీ

దేశబోయిని నర్సింలు

గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారికి ఈనెల 31 చివరి తేదీ అని సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ అన్ని అర్హతలు ఉండి ఓటరు జాబితాలో పేరు లేని వారు తమ ప్రాంతానికి చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద లేదా ఈసిఐ.జిఓవి.ఇన్ లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా అప్లై చేసుకోవచ్చని అన్నారు. మొబైల్ నెంబర్, ఫోటో, గుర్తింపు కార్డు అప్లోడ్ చేయాల్సి వుంటుందని, పది రోజుల్లో దరఖాస్తును పరిశీలించి ఆమోదిస్తారు లేదా తిరస్కరిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని తెలిపారు.

ఘనంగా మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం

చేర్యాల,అక్టోబర్ 27, ప్రభాతవార్త : మాల మహానాడు పట్టణ అధ్యక్షులు పుట్టరాజు ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు 18వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ స్థానిక అ

వనదుర్గమ్మ ఆలయం 3 గంటలకు మూసివేత

పాపన్నపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త: చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేసివేయనున్నట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్‌లు తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయాన్ని సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 8 గంటల నుంచి భక్తులకు వనదుర్గమ్మ దర్శన భాగ్యం కల్పించనున్నట్లు వారు వివరించారు.

చింత ప్రభాకర్‌కు బిసి సెల్ మద్దతు

చింత ప్రభాకర్‌కు మద్దతు తెలుపుతున్న బిసి సెల్ నాయకులు

సదాశివపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రౌండ్ ద క్లాక్‌గా ప్రజలకు అందుబాటులో ఉండే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షులు రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన రవికుమార్ తన అనుచరులతో కలసి చింత ప్రభాకర్‌ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ ఉపాధ్యక్షులు కృష్ణ, నర్సింలు, ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు బిక్షపతి, రవి, శ్రీరామ్, మల్లేశం, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్

అంబులెన్స్ వాహనాలను తనిఖీ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్

కంగ్టి, అక్టోబరు 27, ప్రభాతవార్త: మండలంలోని అంబులెన్స్‌లను 108 అంబు లెన్స్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సూపర్‌వైజర్ హుస్సేన్, 102 సూపర్‌వైజర్ మహేష్‌లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్, హుస్సేన్, మహేష్‌లు మాట్లాడుతూ 102, 108 వాహనాలు ప్రజలకు రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉండాలని సూచించినట్లు పేర్కొన్నారు. తమకు ఫోన్ అందిన 30 నిమిషాల్లో ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఉండాలని సూచించామన్నారు.

నేడు నల్ల పోచమ్మ ఆలయం మూసివేత

మనూర్, అక్టోబరు 27, ప్రభాతవార్త: చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని మండలంలోని బోరంచ గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామిలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 1 గంటలకు ఆలయాన్ని మూసివేస్తామన్నారు. శనివారం రాత్రికి చంద్ర గ్రహణం ఏర్పడుతుందని, మధ్యాహ్నం నుంచి వేదాలు ప్రారంభం అవుతాయని వారు వివరించారు. ఈ నెల 29న ఆదివారం ఉదయం ఆలయాన్ని సంప్రోక్షణ చేసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనానికి అవకాశం కల్పిస్తామన్నారు.

హత్నూరలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న అధికారులు

హత్నూర అక్టోబరు 27,ప్రభాతవార్త: హత్నూర మండలంలోని వివిధ గ్రామా లలో శుక్రవారం ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఆయాశాఖల అధికారులు ప్రారంభించారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో హత్నూర, పన్యాల, కోన్యాల, సికింద్లా పూర్, లింగాపూర్, బ్రహ్మణగూడ,గోవింద్‌రాజ్‌పల్లి, మాదరం గ్రామాలలో కేంద్రాలు ప్రారంబించగా, ఐకెపి ఆధ్వర్యంలో నబాబుపేట, చీక్‌మాద్దూర్, హత్నూర, నాగుల్‌దేవులపల్లి, దౌలాపూర్, దౌల్తాబాద్, దేవులపల్లి, చందాపూర్, గండ్లమాచు నూర్ గ్రామాలలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం దేవేందర్, ఎఓ శ్రీనివాస్,ఎఇఓ ప్రేమ్‌రాజ్,సిసిలు కిష్ట య్య, మహేష్, నాగరాని, హత్నూర సొసైటి సిఇఓ శ్రీనివాస్ కార్యదర్శి మల్లేశం, లింగం తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే, జహీరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తంల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ నాయకులు, పస్తాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు.

సీఎం సభ స్థలిని పరిశీలించిన ఎస్పీ, ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రభాతవార్త: ఈనెల 30వ తేదిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిలు శుక్రవారం సభ స్థలాలను నారాయణఖేడ్‌లో పరిశీలించారు. రహమ్దన్ ఫంక్షన్ వద్ద నిర్వహించే సభకు స్థలాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ దిగే స్థలం బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీ,ఐ. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ.లు, మున్సిపల్ చైర్మన్ రుబీనబేగం నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, ఎంపీటీసీలు రాజునాయక్, హీదయత్‌అలీ, వంశీదర్‌రెడ్డి, సర్పంచ్‌లు సంగప్ప, మాజీ ఎంపీటీసీ సంజీవ్‌సాగర్, బిఆర్ఎస్ నియోజవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, బారస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ,ఎమ్మెల్యే

గెలుపు గుర్రాలు ఎవరు ?

కాంగ్రెస్ గూటికి నీలం మధు ముదిరాజ్ టికెట్ తమకే వస్తుందని ధీమా

మల్లిఖార్జున ఖర్గె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నీలం మధు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ రాజకీయం రోజుకో కొత్త మలుపు తిరుగుతుంది. నిన్నటి వరకు పటాన్‌చెరు బిఆర్ఎస్ టికెట్ కోసం పోటీపడిన నీలం మధు ముదిరాజ్ సీఎం కేసీఆర్ నిర్ణయంతో మరోసారి మహిపాల్‌రెడ్డికి టికేట్ దక్కింది. కాగా మహిపాల్‌రెడ్డికి టికెట్ వచ్చిన అనంతరం సుదీర్ఘ చర్చలు జరిపిన నీలం మధు ముదిరాజ్ తనకు ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ పార్టీ నుండే పోటీ చేస్తానని బహిరంగంగానే ప్రకటించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పాదయాత్రను మొదలు పెట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి మద్దతు లభించింది. కానీ దసరా పండుగ దృష్ట్యా పాదయాత్రలు రెండు రోజులు వాయిదా వేస్తున్నామని తెలిపిన నీలం మధు.. అనంతరం ఢీల్లీలో ప్రత్యక్ష మయ్యారు. నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం పార్టీ పెద్దలతో తీవ్ర మంతనాలను జరిపారు. కాగా ఉన్నట్టుండి ఒక్కసారిగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కండువాతో నీలం మధు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో టికెట్ తమకే వస్తుందని ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు సోషల్ మీడియా గ్రూపుల్లో విస్తృత ప్రచారం మొదలు పెట్టారు. నీలం మధు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇద్దరి మద్యలో పోటీ మరింతగా పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సందిగ్ధంలో కాట శ్రీనివాస్‌గౌడ్ అనుచరులు

ఇదిలా ఉండగా మరోవైపు గత తొమ్మిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలక అందగా ఉంటూ గత ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చివరి రోజుల్లో పోటీకి అవకాశం కల్పించిన 80 వేల పైచిలుకు ఓట్లతో గట్టి పోటినిచ్చిన కాటా శ్రీనివాస్‌గౌడ్ ఓడిపోయిన వెనకడుగు వేయకుండా అన్ని తానై కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో తనదే విజయమంటూ ప్రచారాలను కూడ మొదలు పెట్టారు. కానీ ఇప్పుడు నీలం మధు కాంగ్రెస్‌లో చేరడంతో సందిగ్ధంలో పడిపోయారు. కాటా శ్రీనివాస్‌గౌడ్ అనుచరులు సైతం ఎవరికి టికెట్ వస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నారు.

సోషల్ మీడియాలో జోరుగా ఉపందుకున్న నీలం అనుచరుల ప్రచారాలు

శుక్రవారం నీలం మదు ముదిరాజ్ ఒక్కసారిగా కాంగ్రెస్ కండువాతో ప్రత్యక్షమవ్వగా ఆయన అనుచరులు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రచారాలు జోరుగా మొదలుపెట్టారు. టికెట్ తమకే వస్తుందని ధీమాతో ఈసారి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని సోషల్ మీడియా గ్రూపులో పోస్టులు చేస్తున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మదు పరిస్థితులు ఇలా ఉండగా మరోవైపు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మూడోసారి హ్యాట్రిక్ దిశగా పావులు కదుపుతూ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. మహిపాల్‌రెడ్డి ఆయన అనుచరులు సైతం నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

ఎప్పటి నుంచో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ నీలం మధు ముదిరాజ్ హస్తంతో చేతులు కలపడంతో పటాన్‌చెరులో రాజకీయం మరింత జోరుగా మారింది. ఎన్ఎంఆర్ సేవలతో పాటు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కలిసి వచ్చి తనకు కలిసోస్తుందని నీలం వర్గీయులు అభిప్రాయ పడుతుంటే అభివృద్ధి మంత్రంగా హ్యాట్రిక్ సాధిస్తామని గూడెం మహిపాల్‌రెడ్డి వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

-విలేఖరులతో ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 27, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని రాష్ట్ర ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టిఎన్‌జిఓస్ మాజీ అధ్యక్షులు రాజేందర్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజేందర్, పట్నం మాణిక్యంలు మాట్లాడుతూ బిఆర్ఎస్ రైతులను ఆర్థికంగా బలపడేలా చేస్తుంటే కాంగ్రెస్ రైతులను బికారీలుగా చేస్తోందని దుయ్యబట్టారు. ప్రజలకు అందుబాటులో లేని నాయకుడిని పోలిమేరలోకి రానియ్యకుంటా ఓటర్లు తమ తీర్పును చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌ను భారీ మెజార్టీలో గెలిపించుకుంటామని పట్నం మాణిక్యం అన్నారు. విభేదాలను పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

బిఆర్ఎస్‌కు మండల కో ఆప్షన్ సభ్యులు రాజీనామా చేస్తున్నాం

విలేఖరులతో మాట్లాడుతున్న మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు

పాపన్నపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త: మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గౌస్ పాషా మైనార్టీ నాయకులు మన్సూర్ ఖుర్షిద్, హఫీజ్, తాజన, ఖైరద్, ఆమేర్, బిఆర్ఎస్ నాయకులు పోతేత్తఆర్ ఉమామహేశ్వర్, పద్మాశాలి సంఘం జిల్లా సంయుకనత కార్యదర్శి తూర్పు నగేష్‌లతో కలిసి మాట్లాడుతూ తాము బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఉమామహేశ్వరి మాట్లాడుతూ గత ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి ఆర్థికంగా కష్టనష్టాలకు గురైనా పార్టీలో సముచిత స్థానం కల్పించలేదని విమర్శించారు. ఏ పార్టీలో చేరుతామన్నది త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

రూ.2 కోట్ల నుంచి 2వేల కోట్లు ఎలా వచ్చాయి

ఎమ్మెల్యేను ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్

రామచంద్రాపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త: 2014 ఎన్నికల్లో 2 కోట్ల ఆస్తిని అఫిడవిట్‌లో చూపిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి నేడు 2 వేల కోట్లు ఎలా వచ్చాయో బహిరంగ చర్చలో తెలపాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి టి నందీశ్వర్‌గౌడ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు ఆలయ భూములను, ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను దొంగ డాక్యూమెంట్లు సృష్టించి కోట్లు కాజేశారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా సేవలు చేసిన సమయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మహిపాల్‌రెడ్డి భాగస్వామ్యం ఏమిలేదన్నారు. ఓట్లను పైసలు పెట్టి కొనేందుకు ఎమ్మెల్యే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. తనకు బిజెపి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని, తనను శాసన సభ తలుపులు తట్టేలా ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

టికెట్లు అమ్ముకుంటున్న కాంగ్రెస్...

మైనంపల్లి హన్మంత్‌రావు వద్ద 100 కోట్లు తీసుకుని రెండు సీట్లు ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ఎద్దేవ చేశారు. అవినీతి రహిత ప్రభుత్వానికి ప్రజలు ఎంచుకోవాలని, అందుకు బిజెపి పార్టీని అధికారం అప్పగించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాధురి ఆనంద్, శంషాబాద్ రాజు, బిజెపి నాయకులు అదెల్లి రవీందర్, గిద్దె రాజు, సహదేవ్, కే రాజశేఖర్‌రెడ్డి, బాలరాం, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లమాచునూర్ పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు

తనిఖీ చేసేందుకు వచ్చిన అధికారులు

హత్నూర అక్టోబరు 27,ప్రభాతవార్త: హత్నూర మండలం గుండ్లమూచునూర్ గ్రామం పరిధిలోని పరిశ్రమలు ఆపిటోరియా(ఆరబిందో), కోలేంట్ ,హనర్ పరిశ్రమలను శుక్రవారం ప్రోఫెసర్ల బృందం తనిఖీలు నిర్వహించింది. పరిశ్రమల నుండి జల,వాయు కాలుష్యంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఇప్పటికే చాలసార్లు సంబందిత అధికారులకు పిర్యాదులు చేశారు. మెంబర్ సెక్రెటరికి కూడ పర్యాదు చేశారు. పిర్యాదుల నేపద్యంలో జెన్‌టియు, ఎన్ఐటిలకు చెందిన ప్రోఫెసర్ల బృందం స్థానిక పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించింది. వీరి వెంట జిల్లా పిసిబి ఇఇ గీతాసపారీ,ఎఇ శ్రావణ్ తదితరలు ఉన్నారు.

గొట్టిగార్‌పల్లి సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్

ధరణి పేరుతో రైతులను దగా చేస్తున్న సిఎం

-గొటిగార్‌పల్లి సభలో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త: ధరణి పేరుతో రైతులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దగా చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ మండిపడ్డారు శుక్రవారం వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా కోహీర్ మండల పరిధిలోఇ సేడాగ్టు తండా, సిద్దాపూర్ తండా, గోప్యనాయక్ తండా, గొటిగార్‌పల్లి, పర్శపల్లి, బడంపేట, మనియార్‌పల్లి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు భూములను లాగేసుకుని రైతులకు అన్యాయం, దగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సంవత్సరాల తరబడి రైతులు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం అక్రమంగా లాగేసుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసివేస్తామన్నారు. రైతులకు 2లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. మహిళలకు 2500 రూపాయలు, అడబిడ్డల పెళ్లి కానుకగా 1లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందచేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయకుండా కమీషన్లు వచ్చే పథకాలను అమలు చేశారని మండిపడ్డారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులను మాజీ మంత్రి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్, ఎంపిపి మాధవి, జడ్పీటిసి సభ్యులు రాందాస్, నాయకులు పి నరసింహారెడ్డి, షాకీర్ అలీ, రాజప్ప, ఎంపిఇసి సభ్యులు, సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

హరిచంద్ర నాయక్ తండా సభలో మాట్లాడుతున్న నరోత్తం

కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

ఎన్నికల ప్రచారంలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు చేయడం మరిపోయి ఇప్పుడు అభివృద్ధి చేస్తామంటూ చేస్తున్న మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని, అభివృద్ధినే ధ్యేయంగా పాలన చేస్తున్న బిఆర్ఎస్‌కు ముచ్చటగా మూడో సారి అధికారం కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి, హరిచంద్ర నాయక్, విట్టునాయక్ తండాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వై నరోత్తం ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు (ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ) సంక్షేమానికి పథకాలు అమలు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ వారు చెప్పే మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని, బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ అవకాశం కల్పించాలని వినతి చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, నరేష్, మాజీ జడ్పీటిసిలు కిషన్ పవార్, మాణిక్యం, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, పి చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పెంటారెడ్డి, సంజీవ్‌రెడ్డి, కుత్బోద్దిన్, శంకర్ నాయక్, కేషు రాథోడ్, నారాయణ, యస్ గోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన : కలెక్టర్

రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు పూల మొక్కను అందిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించేందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు సిద్దిపేట హరిత మినర్వా హోటల్‌లో వద్ద జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ పై కాసేపు చర్చించారు. అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్‌కు సీపీ శ్వేత పూల మొక్కను అందించారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

-ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే, చైర్మన్‌లు

జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త: రాష్ట్రంలో, జహీరాబాద్ నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, జహీరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తంలు అన్నారు. ఎన్నికల ఆశీర్వాద సభలో భాగంగా మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్, కాండ పర్వతపూర్ తండా, ఉప్పర్‌పల్లి తండా, జామ్‌జార్ బోలి తండా, మీరిజంపల్లి తండా, విట్టునాయక్ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తండాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే, చైర్మన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో పాలకులు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడవ మారు అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జడ్పీటిసి సభ్యులు అరుణ విజయ్‌మోహన్‌రెడ్డి, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొగుడంపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఇంచార్జి దేవ ప్రసాద్

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌ల ఫోరం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు

చౌటకూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త: సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు అందోల్ కృష్ణ ఆధ్వర్యంలో అంతరాంరెడ్డి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాజీ ఉప ముఖ్యమంత్రి, దామోదర్ రాజనర్సింహా సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నెల 28న సొంత గ్రామమైన చక్రియాల్‌లో తమ అనుచరులు దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని అందోల్ కృష్ణ, అంతరాంరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో చౌటకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్, యూత్ అధ్యక్షులు బాలరాజు, మండల నాయకులు మల్లారెడ్డి, చక్రియాల్ నాయకులు రోలపాటి పండరి, తుంగేపాండర్, భాస్కర్‌రెడ్డి, ప్రభు, శేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెగులు నివారణతో అధిక దిగుబడులు తధ్యం

దేశీ శిక్షణలో ఏడిఏ, శాస్త్రవేత్తలు

న్యాల్‌కల్, అక్టోబరు 27, ప్రభాతవార్త: రైతులు సాగు చేసే పంటలకు సోకిన తెగులు, చీడపీడలను నివారించుకుంటే అధిక దిగుబడులు పొందడం తధ్యమని జహీరాబాద్ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, ఎఫ్‌టీసి ఏడిఏ రామకృష్ణ, బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మిలు అన్నారు. మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో దేశీ శిక్షణ పొ